నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం | 3 డిసెంబర్ 2025
పేజీలు 8








# దొందూ దొందే నా

## నాడు వైసిపి నేడు కూటమి

రాజంపేటపై మాట తప్పడం ఎందుకు



*** ప్రభుత్వ నిర్ణయాలపై ఆందోళనకు సిద్ధమవుతున్న రాజంపేట ప్రజలు**

*** నేటి నుండి ఉద్యమం తీవ్రం చేస్తామంటూ హెచ్చరికలు * కదిలి వస్తున్న అన్ని పార్టీల నేతలు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** ఒకసారి మోసపోయే వారిని అమాయకులు అంటాం. రెండవసారి మోసపోయేవారిని ఏమంటారో అనే విషయం రాజంపేట ప్రజలు ఆలోచించుకోవాలని పలువురు మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం రాజంపేట జిల్లా కేంద్రంగా చేయకుండా అన్యాయం చేసిన ప్రజలు ఓట్లేసి గెలిపించడం వలనే నేడు కూటమి ప్రభుత్వం కూడా ప్రజలకు జిల్లా కేంద్రం సెంటిమెంట్ లేదనుకుని మరోసారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మాటలు జోరుగా వినిపిస్తున్నాయి. అర్హత ఉన్నవాడికి ఉద్యోగం ఇవ్వడం ఎంత న్యాయమో, అన్ని వనరులు అర్హతలు ఉన్న రాజంపేట జిల్లా కేంద్రం చేయడం కూడా అంతే న్యాయమని, అలాకాకుండా రాజకీయ కారణాలతో, స్వార్థ ప్రయోజనాలతో రాజంపేటకు అన్యాయం చేయాలని చూస్తే మాత్రం ఇక ఊరుకునేది లేదని అన్ని పార్టీల నాయకులతో పాట ప్రజలు కూడా ఆందోళన బాట పట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. మరి చూడాలి గతంలోలా మోసపోకుండా ఈసారైనా రాజంపేట జిల్లా కేంద్రం సాధించేవరకు జేఏసీ నేతలతో పాటు, అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాలు, ప్రజలు ముందుకు కదులుతారేమో.

### నేడు రాజంపేటలో భారీ ర్యాలీ

రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని నేడు రాజంపేటలో భారీ ర్యాలీ నిర్వహించేందుకు రాజంపేట రైల్వే కోడూరు ప్రజలు సిద్ధమయ్యారు. స్థానిక బస్టాండ్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీతో తమ అభిప్రాయాలను, మనో భావాలను తెలియజేసి అధికారుల ద్వారా ప్రభుత్వానికి తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాల ప్రజలతోపాటు నాయకులు, ఉద్యోగులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నేడు చేపట్టబోయే ర్యాలీతో రాజంపేట జిల్లా కేంద్రం సాధించేవరకు తమ ప్రయత్నాలు ఆగవని జేఏసీ నేతలు తెలియజేశారు.

### రాయచోటి వద్దు, కడప రాజంపేట ముద్దు,,

తమకు రాయచోటి వద్దని తమను కడప జిల్లాలోనే ఉంచాలని, అలా కాని పక్షంలో రాజంపేట జిల్లా కేంద్రం చేసి రాజంపేట రెవిన్యూ డివిజన్లో తమను కలపాలని సిద్ధవటం, ఒంటిమిట్ట నుండి డిమాండ్లు వినిపిస్తున్నాయి. సిద్ధవటం ఒంటిమిట్ట ప్రజలు రాయచోటి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే అటు కడపకు వెళ్లి రాయచోటికి వెళ్లాలని, ఇటు రాజంపేటకు వెళ్లి రాయచోటికి వెళ్లాలని, ఉదయం బయలుదేరితే అర్ధరాత్రి కూడా తిరిగి

మిగతా 2లో

అన్నమయ్య నడయాడిన నేల, అయితే అన్నమయ్య పేరు ఉన్న జిల్లాకు కేంద్రంగా మాత్రం మారలేకపోయింది. ఇందుకు ప్రధాన కారణం రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలే అనేది స్పష్టంగా అర్థమవుతుంది. ఎవరినైనా ఒక్కసారి మోసం చేయడం సాధ్యం. అయితే రాజంపేట జిల్లా కేంద్రం విషయంలో గతంలో వైసిపి ప్రభుత్వం మోసం చేస్తే, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా అదే దారిలో మోసం చేస్తుందేమోనని ఆందోళన ప్రజల్లో నెలకొని ఉంది. వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని, తాము వస్తే న్యాయం చేస్తాము అని కూటమి అధినేతలు రాజంపేట సాక్షి గా మాట ఇచ్చారు. అయితే రాజంపేట విషయంలో ప్రభుత్వాల మాటలు కోటలు దాటుతున్నాయి కానీ అమలులో మాత్రం మొండి చేయి చూపడం పట్ల రెండవసారి మోసపోవడానికి సిద్ధంగా లేని రాజంపేట ప్రజలు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి.

# రైల్వే కోడూరు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

**-ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తాం**
**-రాజంపేట జిల్లా కేంద్రానికి సంపూర్ణ మద్దతు,,**
**-ముఖ్యమంత్రికి వినతి పత్రం అందించిన**
**రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్**

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్** రైల్వే కోడూరు అభివృద్ధి సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, అలాగే ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రాజంపేట జిల్లా కేంద్రం చేసేందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, అందుకే రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసినట్లు రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి తెలియజేశారు. మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ముఖ్యమంత్రితో టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మరియు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చర్చించారు.

**రైల్వే కోడూరు ప్రాంత అభివృద్ధికి కీలక వినతులు**

రాజంపేట జిల్లా కలగా ప్రజల స్వరం.. సీఎం దృష్టికి తీసుకెళ్లిన ఇంచార్జ్ ,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

మిగతా 2లో







# నిండుకుండలా జరికోన ప్రాజెక్ట్

**-సాగు తాగనీరు అందక రైతుల అగచాట్లు**
**-అర్ధాంతరంగా ఆగిపోయిన కాలువ పనులు**
**-పట్టించుకోని అధికారులు**

**సంబేపల్లి, మేజర్ న్యూస్:** సంబేపల్లి మండల సరిహద్దు ప్రాంతంలో 0.3 టిఎంసి సామర్థ్యంతో రూ 1.15 కోట్లు హెచ్చించి ప్రజలకు తాగునీరు సాగునీరు అందించేందుకు జరిగిన ప్రాజెక్టును నిర్మించారు సంబేపల్లి మండలానికి 15 00 ఎకరాలకు సాగునీరు సంబేపల్లి చిన్నమండెం మండలాలకు తాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును నిర్మించారు అయితే సాగునీరు నీటిమట్ట దేవుడు ఎరుగు తాగునీరైన అందించండి మహా ప్రభో అని పలుమార్లు అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు ప్రజలు గగ్గోలు పెట్టారు అయినా పట్టించుకున్న పాపాన పోలేదు ప్రాజెక్టు నుంచి అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు కలకడ కెవిపల్లి కలికిరి మండలాలకు తాగునీటి కోసం పైపులైన్లు ఏర్పాటుచేసి లిఫ్టిసిస్టం

మిగతా 2లో

# బైపాస్ రోడ్డు నుండి దోభికాలనీకి సిమెంట్ రోడ్డు వేయాలి

**- బురద రోడ్డుతో వాహనదారులు, పాదాచారులకు ఇక్కట్లు**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం బసినికొండ పంచాయతీ బైపాస్ రోడ్డు హెచ్.పి పెట్రోల్ బంక్ నుండి ట్రాన్స్‌కో సబ్ స్టేషన్ మీదుగా దోబీ కాలనీకి వెళ్లే మార్గం గోతులు,బురదమయంగా మారడంతో రాకపోకలకు తీవ్రఇబ్బంది పడుతున్నామని స్థానిక ప్రజలు,వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.మట్టి రోడ్డు కావడం ఆపై గుట్ట ప్రాంతం కావడంతో వర్షం పడితే స్థానిక ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఈ మార్గం మీదుగా విద్యార్థులు,ప్రజలు గంగన్నగారిపల్లి,రామాచార్లపల్లి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పట్టణంలోకి వెళ్లి రావడంతోపాటు ప్రధానంగా దోబి కాలనీ ప్రజలకు,ట్రాన్స్ కో సబ్ స్టేషనుకు రాకపోకలకు ఇదే ప్రధాన మార్గం.ఈ దారికి తారు లేదా సిమెంట్ రోడ్డు వేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని స్థానిక ప్రజలు,విద్యార్థులు కోరుతున్నారు.

# విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయం ఏర్పాటు



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ తెలుగు ఉన్నత పాఠశాల నందు మంగళవారం పాఠశాల విద్యార్థుల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా నాగలక్ష్మి మాట్లాడుతూ తెలుగు ఉపాధ్యాయులు రామకృష్ణ,కృష్ణవేణి,రాధా సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.ఈరోజు నుంచి పాఠశాలలో విద్యార్థులకు గ్రంథాలయం అందుబాటులో ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు మీనా నాగలక్ష్మి తెలియజేశారు.గ్రంథాలయాన్ని విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాఠశాల కార్యాలయపు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కావేజీ నిర్మాణానికి చర్యలు



**సుండుపల్లె మేజర్ న్యూస్:** ఆరు సంవత్సరాల క్రితం అయ్యవారి చెరువుకు ఎగువ బాగాన ఉన్న కావేజి తెగిపోయిందని ఆ కావేజీకి మరమ్మతులు చేయాలని సుండుపల్లి మండలం పెద్దినేని కాల్వ గ్రామపంచాయతీ బత్రాజు గారి పల్లి గ్రామస్తులు మండల టిడిపి అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు కు విన్నవించగా వెంటనే స్పందించిన మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు గుండాల వంక వాగను సందర్శించి కావేజి నిర్మాణానికి తగన ఏర్పాటు చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపి వేగవంతంగా కావేజి నిర్మాణాన్ని చేపట్టేలా చూడాలని మండల పంచాయతీరాజ్ జె ఈ సూర్య నాయక్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యూసుఫ్, కో కన్వీనర్ మహేశ్ వర్మ, మండల టిడిపి సీనియర్ నాయకులు వెంకటేష్ నాయుడు, యూనియన్ భాష, నాగసుబ్బయ్య, చంద్రశేఖర్ రాజు, పాప రాజు, వెంకటరామరాజు, సిద్దయ్య పాల్గొన్నారు.

# ఉపాధిలో లక్ష్యం పూర్తి చేయాలి : పిడి వెంకటరత్నం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో డిసెంబర్ లోపల లక్ష్యం పూర్తి చేయాలని ఉపాధి హామీ పిడి వెంకటరత్నం పేర్కొన్నారు మండల పరిధిలోని బలిజపల్లి గుట్టల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనుల్లో అవకతవకలు లేకుండా చూడాలని కూలీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు పను దినాలు పూర్తి చేయడంతో పాటు ఎక్కువ పనులు చేసేందుకు ఆసక్తి కనబరచాలని ఉపాధి పనులు లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో మాలిక్ భాషా ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# పీఎం ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- తెలుగుదేశం పార్టీ నాయకుల సూచనలు**



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** పీఎం ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దమండలం మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కార్యదర్శి మనోహర్ నాయక్ కోరారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చడానికి సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలు ఇళ్ల కోసం ఆవాస్ యోజన పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ నెల 14 తేదీ వరకు ప్రభుత్వం గడువునిచ్చిందన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు బాలసుబ్రమణ్యం,బిసి నియోజకవర్గ నాయకుడు బిక్కా మధుకర్ యాదవ్,రెడ్డి బాషా,ఆర్ఎంపీ డాక్టర్ సిబ్యాలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండలా జరికోన ప్రాజెక్ట్

(మొదటి పేజీ తరువాయి)ద్వారా నీటిని తీసుకెళ్లారు కలకడ మండలం సరిహద్దు ప్రాంతానికి ఆనుకుని ఉన్న సంబేపల్లి మండలం ఎస్ సోమవారం పంచాయతీ దేవళంపేటలో నుంచి కలికిరి మండలానికి పైప్లైన్ ద్వారా నీరు వెళ్తుంది అక్కడ గ్రామస్తులు సాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు పలుమార్లు నాయకులు ప్రజలు అధికారులకు చెప్పుకొని వినతి పత్రాలు అందజేసిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని ప్రజలు చెబుతున్నారు ఎస్ సోమవారం గ్రామంలో ఇప్పటికే అధికారులు 10 బోర్ల వరకు వేశారు చుక్కనీరు కూడా పడలేదు ఇప్పటికీ ఆ ఊరికి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు కూటమి ప్రభుత్వంలోనైనా మా గ్రామానికి నీటి సమస్య తీరుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు కాలువల కోసం వైకాపా



ప్రభుత్వం రూ 50 లక్షలు నిధులు మంజూరు చేసింది పనులు తప్పించుకున్న గుత్తేదారు కాల్వ పనులు రెండు కిలోమీటర్ల వరకు చేసి బిల్లులు రాకపోవడంతో వదిలేసి వెళ్లిపోయాడు దీంతో కాలువల్లో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి ప్రస్తుత ప్రభుత్వం స్పందించి సంబేపల్లి చిన్నమండెం మండలాలకు తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైల్వే కోడూరు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**వినతి కి సానుకూలంగా ముఖ్యమంత్రి స్పందించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్వేల్ మండలం అనుంపల్లి వద్ద రెండు నూతన బ్రిడ్జుల నిర్మాణం, ఫోర్ లైన్ హైవే పనుల వేగవంతం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల విస్తరణ, హార్టికల్చర్ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, ప్రధాన గ్రామాల మధ్య కనెక్టింగ్ రోడ్ల విస్తరణ మరియు అభివృద్ధి, అలాగే రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం వంటి పలు కీలక అంశాలు వివరించారు.అనంతరం రాజంపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్న బలమైన అభిప్రాయం, ప్రాంత ప్రజల దీర్ఘకాల అభిలాషలను ముఖ్యమంత్రి కి తెలియజేసారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, ప్రజల అభిలాషను గౌరవిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# దొందు దొందే నా

**(మొదటి పేజీ తరువాయి)**సొంత గ్రామాలకు చేరుకునే అవకాశం ఉండదని, ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, అలాగే రాయచోటి జిల్లా కేంద్రం కు వెళ్లాలంటే ప్రమాదకర ఘాట్ రోడ్లు ఉన్నాయని, రాయచోటి జిల్లా కేంద్రం దగ్గరికి తాము వెళ్లాలంటే ఘాట్ రోడ్ లోనే తమ సగం ప్రాణాలు పోతాయని, తమకు రాయచోటి వద్దని రాజంపేట కడప ముద్దని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి వైసీపీ ప్రభుత్వం కలిపిన జిల్లా విభజన విషయం నేడు కూటమి ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో వేచిచూడాలి. ఈసారి మాత్రం రాజంపేట ప్రజలు తగ్గేదేలే అంటూ ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఎలా పరిష్కరిస్తుందో ప్రభుత్వ తీరు ఏంటో చూడాలి.

# స్థానిక సంస్థల కోసం తెలుగుదేశం పార్టీని బలోపేతంచేయాలి

**లక్కిరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** రానున్న, స్థానిక సంస్థల కోసం తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో పటిష్టం చేయాలని రాజంపేట ప్రధాన కార్యదర్శి అట్టూరి నాగమణి రెడ్డి మరియు లక్కిరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సూచన మేరకు రాజంపేట ప్రధాన కార్యదర్శి అండ్లూరి నాగమణి రెడ్డి మరియు యనుమల మదనమోహన్ లు పార్టీ నాయకులు, కన్వీనర్లు, కో కన్వీనర్లతో కలిసి 16,18,27,28,32 పోలింగ్ బూతుల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేస్తున్న అభివృద్ధి పనులను మరియు ఇంకా చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరించారు. యనుముల మదన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా,యువజన%డ% క్రీడ శాఖ మంత్రివర్యులు శ్రీమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైనటువంటి మౌలిక వసతులను ఏర్పాటు చేశారని ఎన్నికల హామీల్లో ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలు కాక మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కావున మనందరం తెలుగుదేశం పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, క్లస్టర్ కన్వీనర్ శంకరపు జయరాం, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ,%శీ% దేవానంద రెడ్డి, సిద్దక వెంకట్రాంరెడ్డి, కావలి ఆంజనేయులు, మంద సహదేవ, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, ఆదిశేషు, ఆర్కే హేమంత్, శివశంకర్, యూనిట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు,బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో ముమ్మరంగా ‘విజిబుల్ పోలీసింగ్’

రాయచోటి, మేజర్ న్యూస్: జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ‘విజిబుల్ పోలీసింగ్’ కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ లక్ష్యంగా పటిష్టమైన చర్యలు చేపట్టారు.జిల్లాలో గంజాయి వంటి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.హెల్మెట్/సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని ప్రజలకు సూచించారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై జరిమానాలు విధించారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలకు రక్షణ కల్పించే చట్టాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. భద్రతకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు సూచించారు.





## తాత్కాలిక ఉపాధ్యాయులుగా దరఖాస్తు ఆహ్వానం



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేయుటకు మండల విద్యా వనరుల కేంద్రంలో ఈనెల 4 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఎల్ నాగయ్య, అనంత కృష్ణులు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్జిటిగా, నందలూరు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్రం( ఉర్దూ) , జీవశాస్త్రం( ఉర్దూ) ఉపాధ్యాయులుగా పని చేయుటకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్జీటీ లకు పదివేలు, స్కూల్ అసిస్టెంట్ల కు వేతనం రూపాయలు 12,500/- ఉంటుందని అన్నారు. సమగ్ర శిక్షణ ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల రైల్వే కేంద్రం నందు మంగళ వారం అఖిల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ దక్షిణ మధ్య మండలం ఆధ్వర్యంలో 48 గంటల నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. ఉమ మాహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత పై కేంద్ర ప్రభుత్వం సవతి ప్రేమచూపడం జరుగుతుందని అన్నారు. లోకో పైలట్ లకు సంభందించిన కిలో మిటర్ అల్లోవెన్స్ పెంచాలని, ప్యాసింజర్ రైలు లోకోపైలట్‌కు 6 గంటలు, గూడ్స్ రైలు లోకో పైలట్‌కు 8 గంటల మించి డ్యూటీ ఇవ్వరాదని, డ్యూటీకి దిగిన తర్వాత 16 గంటల రెస్ట్ ఉండేలా చూడాలని, ప్రతి డ్యూటీ నైట్ కాకుండా మార్పులు ఉండేలా చూడాలి అని, క్రూను నందలూరు స్టేషన్‌కు తిరిగి వచ్చేల చూడాలని డిమాండ్ చేశారు. వెంటనే లోకో పైలట్ లకు సంబంధించిన డిమాండ్‌లను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు బ్రెన్స్ చైర్మన్ గూడూరు చంద్ర శేఖర్, కార్యదర్శి జె. వంశీ కృష్ణ, ఆర్గనైజేషన్ ప్రసిడెంట్ కె.రమేష్, కోశాధికారి పి. రాజ శేఖర్, వర్కింగ్ ప్రసిడెంట్ బి . శ్రీనివాస కుమార్, వైస్ ప్రసిడెంట్ పి. వెంకటేశ్వర్లు మరియు ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## కాలిబాటలో అడవి ద్వారా తిరుమల వెళ్ళు భక్తులకు అనుమతి లేదు

### -అన్నమయ్య జిల్లా అటవీశాఖ విజ్ఞప్తి

**రాజంపేట మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం, కుక్కలదొడ్డి గ్రామం నుండి అటవీ ప్రాంతం అనగా అన్నమయ్య కాలి మార్గం ద్వారా తిరుమల వైపు వెళ్లే భక్తులకు అన్నమయ్య జిల్లా అటవీశాఖధికారులు అనుమతిని నిరాకరించడమైంది. అన్నమయ్య జిల్లా అటవీ శాఖాధికారి ఆర్. జగన్నాథ్ సింగ్, ఐఎఫ్ఎస్సి మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లుడుతూ ఈ అటవీ మార్గం గుండా అటవీ జంతువులు అనగా ముఖ్యంగా చిన్న పిల్లలతో కూడిన ఏనుగుల గుంపులు అధికంగా కలవు వాటి వలన ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మరియు గత%శీ%లో అన్నమయ్య అటవీ డివిజన్ నందు ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజాశ్రేయస్సు కొరకు అటవీశాఖ ఈ మార్గం ద్వారా తిరుమల వెళ్ళు భక్తులకు అనుమతిని నిరాకరించడమైంది. తిరుమల వెళ్ళు భక్తులు అటవీ శాఖకు సహకరించి, రోడ్డు వెంబడి తిరుమలకు వెళ్ళుదురని వారు తెలియజేశారు.







# తంబళ్లపల్లె కోర్టుకు మాజీ మంత్రి జోగి రమేష్

### -కల్తీ మద్యం కేసులో రిమాండ్ ..
### -కోర్టు వద్ద భారీ బందోబస్తు..

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** ములకలచెరువు కల్తీ మద్యం కేసులో నిందితులుగా మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాములు మంగళవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సీఐ కిషోర్ కుమార్ లు పీ.టి వారెంట్ పై తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టుకు నెల్లూరు సబ్‌జైలు నుండి పటిష్ట బందోబస్తు మధ్య తరలించారు.ముందస్తుగా ములకలచెరువు సిఐ వెంకటేశులు తమ పోలీస్ సిబ్బందితో కోర్టు ప్రాంగణంతో పాటు తంబళ్లపల్లె క్రాస్, ఆర్టీసీ బస్టాండ్‌వద్ద పోలీసులుతోపాటు స్పెషల్‌స్క్వాడ్ పోలీసులు మోహరించారు. మాజీమంత్రి జోగిరమేష్‌ను తీసుకొస్తున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మదనపల్లి వైకాపా ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్, వైకాపా నాయకులు, కార్యకర్తలు వందలాదిగా ఎమ్మెల్యే స్వగృహం వద్దకు చేరుకున్నారు. ముందస్తుగా పరిస్థితిని గమనించిన పోలీసులు క్రాస్ రోడ్డుతో పాటు ఆర్టీసీ బస్టాండ్ నుండి కోర్టు వరకు బందోబస్తుతో పాటు ఆ రహదారిలో ఎలాంటి వాహనాలు అనుమతి ఇవ్వలేదు వందలాది కార్యకర్తలతో ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకుని కోర్టువద్దకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు అక్కడికక్కడే అడ్డుకున్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిని అడ్డుకోవడంతో కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగి పోలీసులు డౌన్ డౌన్, మాజీ మంత్రిని అక్రమంగా అరెస్టు చేశారని నినాదాలు చేశారు. జోగిరమేష్ వస్తున్న పోలీసు వాహనాన్ని అడ్డుకొని కార్యకర్తలు ఆందోళన చేయగా పోలీసులు వారిని పక్కకు నెట్టి వాహనాన్ని ముందుకు పోనిచ్చారు. కోర్టులో ప్రవేశపెట్టిన జోగి రమేష్, జోగి రాములకు న్యాయమూర్తి ఉమర్ ఫరూక్ వారికి 14 రోజులు రిమాండ్ విధించారు. కోర్టు నుండి బయటకు వస్తున్న సమయంలో పోలీసుల వలయంలో జోగిరమేష్ మీడియాతో మాట్లాడడానికి పోలీసులు అనుమతించక పోలీస్‌వ్యాన్ ఎక్కించి పటిష్ట బందోబస్తు మధ్య నెల్లూరు సబ్ జైలుకు తరలించారు. పోలీసులు సైతం పెద్ద ఎత్తున మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకున్నారు.

## రేషన్ షాపులలో ఆకస్మికతనిఖీలు : సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి




**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలం లో రేషన్ షాపులను సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ పంపిణీ లో అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ కళ్యాణి ఎమ్ ఎల్ ఎస్ పాఇంట్ సిబ్బందిని రేషన్ డీలర్లను ఆదేశించారు. మంగళవారం ఆమె కలికిరిలోని ఎమ్ ఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీచేశారు. ఈ సందర్భంగా గోడౌన్‌లోని స్టాకును తనిఖీ చేసి రేషన్ డీలర్లకు సక్రమంగా తూకాలు వేసి ఇవ్వాలని, సరైన సమయంలో డీలర్లకు రేషన్ తరలించాలని గోడౌన్ డీటీ నారాయణరెడ్డికి సూచించారు. అనంతరం కలికిరి పట్టణంలోని 6,8,11, ఎఫ్ఏ షాపులను తనిఖీ చేసి అక్కడ స్టాక్ తనిఖీ చేశారు రాగులు , బియ్యం, చక్కెర సక్రమంగా అందుతున్నాయా లేదా, సరైన ధరలకు ఇస్తున్నారా అని రేషన్ కార్డు దారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని, తూనికల్లో ఎలాంటి తేడాలు రాకుండా చూడాలని, రేషన్ పంపిణీలో సమయపాలన పాటించాలని వారికి సూచించారు. అనంతరం మండలంలోని మర్రికుంట పల్లి పంచాయతీలో జరుగుతున్న రీ సర్వే ని పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వేను రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సక్రమంగా చేసి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరికుమార్, డిటి సయ్యద్, సి ఎస్ డి టి విజయ్ కుమార్ రెడ్డి, గోడౌన్ డిటి నారాయణరెడ్డి, రీ సర్వే డిటి చంద్రశేఖర్ రెడ్డి, సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వో శిల్ప, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి

### -దివ్యాంగుల సంక్షేమంపై జగన్ పాలనలో చేసిన సేవలు చారిత్రాత్మకాలు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** డిసెంబరు3వ తేదీన నిర్వహించే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు.మనిషిని తీర్చిదిద్దేది శరీర సామర్థ్యం కాదని, మనసులోని మంచితనం, ధైర్యం, పట్టుదలే నిజమైన బలం అని పేర్కొన్నారు. జీవితంలో ఏ అవరోధం వచ్చినా ఆత్మన్యూనత కు లోను కాకుండా, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని దివ్యాంగులకు ఆయన పిలుపునిచ్చారు.గత జగన్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని సేవగా, బాధ్యతగా తీసుకుని ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తుచేశారు. రాయచోటి నియోజకవర్గంలో ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో ట్రైసైకిళ్లు, బ్యాటరీ త్రీ వీలర్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు వంటి అవసరమైన సహాయక పరికరాలు, సబ్సిడీ లోన్లు పంపిణీ చేసిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దివ్యాంగుల సమస్యలు, అవసరాలను తెలుసుకుని పరిష్కరించడానికి గత ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలు కూడా ఏర్పాటుచేసిందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి దివ్యాంగుడికి జగన్ పాలనలో నిష్పక్షపాతంగా పెన్షన్ అందేది అని గుర్తు చేస్తూ, నేటి కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్నా వికలాంగుల పెన్షన్లతోపాటు ఏ కొత్త పెన్షన్లను మంజూరు చేయలేదన్నారు. ఇది వరకే పెన్షన్ పొందుతున్న దివ్యాంగులకు సదరం రీ వెరిఫికేషన్ పేరిట పెన్షన్ల కోతకు పాల్పడటం అత్యంత అన్యాయం, అమానుషం అని అన్నారు.10%-%15 ఏళ్లుగా నిరంతరంగా పెన్షన్ పొందుతున్న దివ్యాంగులను కూడా జాబితా నుంచి తొలగించడం ప్రజాహితానికి విరుద్ధమన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్ల వయస్సు నుంచే పెన్షన్ ఇస్తామని ఎన్నికల ముందు ఘోషించిన హామీని కూటమి ప్రభుత్వం పూర్తిగా మరిచి పోయిందన్నారు. వాగ్దానాలు కేవలం మాటలుగానే మిగిలి పోయాయని, సామాజిక న్యాయంపై కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం బహిర్గతమైందని వ్యాఖ్యానించారు.దివ్యాంగుల గౌరవం, హక్కులను కాపాడు కోవడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



సూర్య
www.suryaa.com

బుధవారం
3 డిసెంబర్ 2025

# రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రైల్వే కోడూరు ఎమ్మెల్యే ర్యాలీ



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి బంగ్లాలో మంగళవారం జేఏసీ నాయకులు సమావేశం అయ్యారు ఈ సమావేశంలో మాట్లాడుతూ కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజంపేట జిల్లా కేంద్రం కోసం జేఏసీ పిలుపు మేరకు రాజంపేట సబ్ కలెక్టర్ కి జిల్లా కేంద్రం ఆవశ్యకత గురించి వివరిస్తూ జిల్లా కేంద్రం చేయాలి రాజంపేట ను అని వినతిపత్రం ఇవ్వడానికి రాజంపేటపాతబస్టాండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇవ్వడానికి నేను సైతం అంటూ జిల్లా కేంద్రం రాజంపేట ను చేయాలి అని రేపు మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రజలు స్వచ్ఛందంగా జనసేన పార్టీనాయకులు, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి కలుపుకొని. ర్యాలీలో పాల్గొనాలని అలాగే రాజంపేట అన్నమయ్య నడిఆడినటు వంటి రాజంపేట ను కాకుండా రాయిచోటిని జిల్లా కేంద్రం ఉంచుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్న నోరు మెదపకపోవడం మనం చేతగాని వాళ్ళమా? రండి కదలి రండి రాజంపేట జిల్లా కేంద్ర ఆవశ్యకత తెలియాలంటే స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని రాజంపేటసబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి నేను సైతం అంటూ ప్రతి ఒక్కరూ ముందడుగు వేయండి అని జేఏసీ నాయకులు పిలుపు ఇవ్వడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛం దంగా పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్నివిజయవంతం చేయవలసిందిగా కోరారు. రాజంపేట జిల్లా కేంద్రం యొక్క ఆవశ్యకత తెలియాలంటే రాజంపేటజిల్లాకేంద్రంకుసంబంధించిన అన్ని మండలాల నాయకులురాజంపేట పాత బస్టాండ్ కు పార్టీలకతీతంగా, విద్యార్థిసంఘనాయకులు,విద్యార్థులు,మహిళలు స్వచ్ఛం దంగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలనాయకులుజేఏసీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో బూన్ విద్యార్థి అద్వితీయ ప్రతిభ

**- నాలుగు బంగారు పతకాలు కైవసం చేసుకున్న కుశల్ సాయి - జాతీయస్థాయి పోటీలకు ఎంపిక - అభినందించిన కరస్పాండెంట్ శంకర్,హెచ్.ఎం రమాదేవి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో 11 ఏళ్ల విభాగంలో మదన పల్లె పట్టణంలోని బూన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 5వ తరగతి చదవుతున్న డి.యల్ కుశల్ సాయి సత్తాచాటాడు.నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి స్కయ్ పోటీలకు ఎంపిక య్యాడు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శంకర్,ప్రధానోపాధ్యాయురాలు రమాదేవిలు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థి కుశల్ సాయి స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో నాలుగు బంగారు పతకాలుకైవసంచేసుకునిజాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు.ఈ విద్యార్థి వచ్చేఏడాదిహైదరాబాద్‌నగరంలోజరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.ఆ పోటీలలో ప్రతిభ కనబరిచి పాఠశాల మరియు మదనపల్లి పట్టణ కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఆకాంక్షించారు. తమ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతోపాటు క్రీడలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామ న్నారు.జాతీయ స్కయ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైన కుశల్ సాయికి పాఠశాల ఉపాధ్యా యులు,తోటి విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## అంగ రంగ వైభవంగా భాకరాపేటలో అయ్యప్పస్వామి అంబలం పూజ



**సిద్ధవటం, మేజర్‌న్యూస్ :** అంగరంగ వైభవంగా సోమవారం రాత్రి భాకరా పేట శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానం నందు అయ్యప్ప స్వాముల అంబలంపూజ కార్యక్రమం నిర్వహించారు పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు పిల్లలు పెద్దలు పాల్గొని స్వామి వారి భజన కీర్తనలు ఘనంగా నిర్వహించారు వచ్చిన భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించారు వచ్చిన భక్తులకు అయ్యప్ప స్వాములు తీర్థ ప్రసాదం చేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములుగ్రామప్రజలుపిల్లలుపెద్దలుమహిళలు ప్రజలు పాల్గొన్నారు.





## మదనపల్లి జిల్లా ఏర్పాటులో శాసనసభ్యుల కృషి ప్రశంసనీయం

**- షాజహాన్ బాషాను ఘనంగా సత్కరించిన మెప్మా సిబ్బంది**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** 12 లక్షల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 17 నెలల్లో మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటిస్తూ తంబళ్లపల్లె, పీలేరు,పుంగనూరు, మదనపల్లి నియోజకవర్గాలను మదనపల్లి జిల్లా పరిధిలోకి తీసుకొస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంలో కీలక పాత్ర పోషించిన మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషాను మదనపల్లి మెప్మా కార్యాలయంలో మెప్మా సిబ్బంది ఆర్పీలు ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించి,ఎమ్మెల్యే షాజహాన్ బాషాను శాలువతో సత్కరించి మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది మాట్లా డుతూ మదనపల్లి ప్రజల ఆకాంక్షల నెరవేరుస్తూ మదనపల్లి జిల్లా ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామని,ఈ కార్యక్రమంలో కీలక పాత్ర వహించిన ఎమ్మెల్యేకి ఘనంగా సత్కరిం చడం మా బాధ్యతని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తూ 110 సంవత్సరాల కలలను సాకారం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మదనపల్లి జిల్లాను అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఎంఎం మధుసూదన్ రెడ్డి,సిఓలు భాను ప్రకాష్,అనిత, నాగేంద్రప్రసాద్, మస్తాన్,జబీవుల్లా,తులసి,ఆర్పీలు జాఫరున్ని షా,నాగజ్యోతి, వసంత,పుష్ప, యశోద, లక్ష్మి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



**పెనగలూరు , మేజర్‌న్యూస్:** పెనగలూరు మండలంలో ఖాళీగా ఉన్న 1 స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), 3 సెకండరీ గ్రేడ్ టీచర్లఅకాడమిక్ఇన్స్ట్రక్టర్ పోస్టుల కొరకు అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ- 1, ఎం గిరి వరదయ్య తెలిపారు. 5 నెలలు కాల పరిమితి. స్కూల్ అసిస్టెంట్ తెలుగు పోస్టునకు డిగ్రీ ,బిఈడితో పాటు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరిగా ఉండాలి. నెలకు 12,500 వేతనం చెల్లించబడును. జిల్లా పరిషత్‌ఉన్నతపాఠశాల నర్సింగ రాజ పురం నందు పనిచేయాల్సి ఉంటుంది. సెకండరీ గ్రేడ్ పోస్టులకు ఇంటర్మీడియట్ ,టీచర్ ట్రైనింగ్‌తో పాటు టెట్ క్వాలిఫై అయి ఉండాలి. నెలకు 10వేల రూపాయలు వేతనం చెల్లించబడును. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లపురెడ్డిపల్లి , కట్టావారిపల్లి మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండూరు నందు ఖాళీలు కలవు. ప్రభుత్వము నిర్దేశించిన దరఖాస్తు ఫారంతో పాటు విద్యా అర్హతల సర్టిఫికెట్లు మరియు బ్యాంకు అకౌంట్ జిరాక్స్ కాపీలను జతపరిచి ఈనెల 5వ తేదీ లోపల మండల విద్యాశాఖ కార్యాలయము నందు అందజేయవ లెను. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడును.

## మంగంపేట మిల్లుల సమస్యలను పరిష్కరించిన ముక్కా రూపానంద రెడ్డి



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మంగంపేట 120 పరిశ్రమల పునరుద్ధరణకు ముందడుగు, ఫలించిన ముక్కా రూపానంద రెడ్డి చొరవ చూపారు. స్థానిక మం డలం మంగంపేట మైన్స్ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా ముగ్గురాళ్ల మిల్లుల కు అవసరమైన రాయి సరఫరా ఏపీఎండిసి యాజమాన్యం, మిల్లుల యాజమాన్యం మధ్య ఉన్న కొన్ని సమస్యల కారణంగా నిలిచిపోవడంతో 120కి పైగా మిల్లులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమస్యల వల్ల స్థానిక పరిశ్రమలు, కార్మికులు రోజువారీ ఉపాధిపై ప్రతికూల ప్రభావం పడింది.ఈ పరిస్థితిని మంగంపేట ప్రాంత మిల్లు యజమానులు రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి దృష్టికి తేవడం జరిగి ంది. ఈ నేపథ్యంలో ముక్కా రూపానంద రెడ్డి స్పందించి విజయవాడలోని ఏపీఎండిసి హెడ్ ఆఫీస్ నందు ఎండీతో ప్రత్యక్షంగా మాట్లాడంతో మంగంపేట మైన్స్‌లో సరఫరా నిలిచిపోవడానికి కారణాలను తెలుసుకుని సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు.అందువలన ఫలి తంగా మంగంపేట మైన్స్ నుంచి మిల్స్‌కు రాయి సరఫరా పునరుద్ధరించేందుకు ఏపీఎండిసి అం గీకరించింది.దీంతోగతకొన్నిరోజులుగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్న 120 మిల్లుల సమస్యకు పరిష్కారం లభించింది. పరిశ్రమల కార్యకలాపాలు తిరిగి పునరుద్ధరించుకునే అవకాశమొచ్చింది. అం దువలన తిరిగి మిల్లులకు ముగ్గురాయి సరఫరా యధావిధిగా పునరుద్ధరించడం జరిగింది.స్థానిక పారిశ్రామికవేత్తలు ఈ సమస్యను పరిష్కరించి నందుకు ముక్కా రూపానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రాంత అభివృద్ధి పరిశ్రమల ప్రోత్సాహం కోసం ఆయన చూపుతున్న కృషి ప్రశంసనీయమని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఏపిఎండిసి హెడ్ ఆఫీసీ నందు జరిగిన చర్చలలో స్థానిక పల్లవ రైజింగ్ మిల్లుల యజమానులు విజయ వాడకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రామిక వేత్త విశ్వేశ్వర నాయుడు, మంగంపేట టిడిపి నాయకులు తల్లెం రమణారెడ్డి తో పాటు మిల్లులు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కె వి.పల్లిలో మండల సర్వసభ్య సమావేశం




**కెవిపల్లి మేజర్ న్యూస్** : కె.వి.పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీఈశ్వర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మండల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల సమస్యలు, మౌలిక వసతుల పురోగతి విషయాలపై అధికారులు నివేదికలు ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు స్థానిక సమస్యలను ప్రస్తావించగా, పరిష్కారానికి తక్షణ చర్యలుతీసుకోవాలనిఎంపీపీఈశ్వరసూచించారు. ఈసమావేశంలో ఎంపీడీవో సుధాకర్, కేవీ పల్లి ఎస్ఐ చిన్నారెడ్డి సహా మండల అధికారులు పాల్గొన్నారు.



## కౌశల్ - 2025 ప్రతిభా అన్వేషణ

**– రాష్ట్రస్థాయికి అన్నమయ్య జిల్లా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు**

**– మధుమతి, కౌశల్ జిల్లా కోఆర్డినేటర్**

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ సైన్స్ డే మరియు ఏపీ కాస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కౌశల్ సైన్స్ ప్రతిభా అన్వేషణ పోటీలు 2025 జిల్లా స్థాయి లో నిర్వహించిన ఆన్లైన్ పోటీల్లో మన అన్నమయ్య జిల్లా నుండి ఈ క్రింది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు అని కౌశల్ అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ మధుమతి మరియు జిల్లా జాయింట్ కోఆర్డినేటర్ ఎం వెంకటరమణ ఫలితాలను ప్రకటించారు.బి రెడ్డి ప్రసన్న జడ్పీహెచ్ఎస్ రెడ్డివారిపల్లె,బుర్రపోతుల వెన్నెల జడ్.పి.హెచ్.ఎస్ బీపీ రాచ పల్లి,కే. గౌరీ ప్రియ జడ్.పి.హెచ్.ఎస్ గట్టు,ఎం.గోపిక జడ్పీహెచ్ఎస్ బోయిన్పల్లి,పి.ప్రసన్నబీసీవెల్ఫేర్‌పీలేరు,ఆవులకుంటహర్షిత జడ్.పి.హెచ్.ఎస్ బీపీ రాచపల్లి,ముని చందు బీసీ వెల్ఫేర్ పీలేరు,సౌమ్య జడ్పీహెచ్ఎస్ రాజం పేట, నాగూరు సుష్మతాజ్ జడ్పీహెచ్ఎస్ మాసాపేట ,అల్మాస్ జడ్పీహెచ్ఎస్ కురబలకోట,భవ్యశ్రీ,కలికిరి,లిఖితజడ్పీహెచ్ఎస్‌రాయచోటిలు ఎంపికయ్యారు.

## 5న సర్వసభ సమావేశం



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలంలో డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం సర్వసభ సమావేశం జరగనున్నట్లు ఎంపీడీవో ఏ ఆదినారాయణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సర్వసభ సమావేశానికి మండల అధ్యక్షులు మంత్రివర్యులు మండల నాయకులు మండల అధికారులు పంచాయతీ సెక్రటరీలు పంచాయతీ సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు ప్రతిఒక్కరుసార్వసభ సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు మండలంలోని సమస్యలపై అభివృద్ధి పనులపై చేపట్టవలసిన పనులపై ఆయా శాఖల అధికారులు సమస్యలను తెలియజేయడం జరుగుతుందని అధికారులు వాటి పరిష్కార మార్గాలు కూడా తెలియచెప్పుతారని ఆయన తెలిపారు.

## పిఎంఏవై పథకం ద్వారా సచివాలయంలో ఆన్లైన్ చేసుకోండి

**చిన్నమండెం, మేజర్‌న్యూస్** : పీఎం ఏవై పథకం ద్వారా సొంత స్థలములు లేదా ప్రభుత్వం నుండి పొందిన పట్టా స్థలములో ఇల్లు నిర్మించుకోవాలనుకునే అర్హులైన లబ్ధిదారులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు డిసెంబర్ 14వ తేదీ వరకు గడువు ఇవ్వడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పీఎం ఏవై పథకం ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని గ్రామ మున్సిపల్ వార్డు సచివాలయాల్లో వివరాలు నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మరియు రాష్ట్ర అధ్యక్షులు మోడం వీరాంజనేయ ప్రసాద్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు ప్రతి ఒక్కరికి సొంత ఇంటి కలను నెరవేర్చాలని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సంకల్పం నెరవేర్చాలని ఆయన కోరడం జరిగిందన్నారు.

# పంచాయతీ కార్యదర్శి నియామకంలో జాప్యమెందుకు...?

- మా పెండింగ్ వేతనాలకు మోక్షం లభించేదెప్పుడు
- ఎంపీడీవోకు కురవంక పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల వినతి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : కురవంక పంచాయతీ సెక్రటరీని ఇటీవల జిల్లా పంచాయతీ అధికారి సస్పెండ్ చేశారని,అయితే ఇప్పటి వరకు నూతన సెక్రటరీ నియమించలేదని,కొత్త పంచాయతీ కార్యదర్శిని ఎప్పుడు నియమిస్తారని,గత మూడు నెలలుగా పెండింగులో ఉన్న వేతనాలను ఎప్పుడు చెల్లిస్తారని మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద కురవంక వార్డు మెంబర్లతో కలిసి పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో తాజ్ మాస్రూరుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు కృష్ణమూర్తి,నాగరాజులు మాట్లాడుతూ కురవంక గ్రామపంచాయతీలో 12 వార్డుల్లో పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. వీరితోపాటు వీధిలైట్లు,బిల్ కలెక్టర్,వాటర్ మ్యానుతో కలిపి ఇద్దరు ఆటో డ్రైవర్లు పని చేస్తున్నారన్నారు. గత మూడు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయంగా గ్రామ సర్పంచిని వివరణ కోరితే పారిశుధ్య కార్మికులకు జీతాలు పెట్టే బాధ్యత సెక్రటరీదేనన్నారు. ఇక్కడ గతంలో పనిచేసిన సెక్రటరీ అవినీతి ఆరోపణలతో సస్పెండ్ కావడంతో కురవంక పంచాయతీలో సెక్రటరీ లేక వేతనాలు అందడం లేదని ఆరోపించారు. ఎంతో అభివృద్ధి సాధిస్తున్న కురవంక పంచాయతీకి సెక్రటరీని నియమించకుండా ఎంపీడీవో సాకులు చెబుతున్నారని,ఇది సమంజసం కాదన్నారు. వెంటనే కురవంక పంచాయతీకి సెక్రటరీ నియమించి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు అందేవిధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో పారిశుద్ధ్య కార్మికులు నారాయణమ్మ, రవణమ్మ, రాధాకృష్ణ,రెడ్డెమ్మ, అంజి,సురేష్, చంద్రకళ ,లక్ష్మీదేవి, సరోజమ్మ, కుమార్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# బలమైన ప్రజా పోరాటాలతోనే మదనపల్లి జిల్లా సాకారమైంది

- మదనపల్లి జిల్లా సాధన జేఏసీ నాయకుల స్పష్టం
- బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమకారుల విజయోత్సవ ర్యాలీ
- హాజరైన రాష్ట్ర అధ్యక్షులు బందెలగౌతం కుమార్





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం మదనపల్లె పట్టణంలో పెద్దఎత్తున బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతం కుమార్ ఆధ్వర్యంలో మదనపల్లి జిల్లా ఉద్యమకారుల విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ టిప్పు సుల్తాన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. అంబేద్కర్ సర్కిల్ నందు నిర్వహించిన బహిరంగ సభలో వక్తలు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అదే రోడ్లపై అనేక పోరాటాలు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టామని,నిర్బంధనలు, అరెస్టులకు కేసులకు భయపడ లేదని తెలిపారు. బందెల గౌతమ్ కుమార్,యమలా సుదర్శనంలు మాట్లాడుతూ ప్రజా పోరాటాలను ప్రజాభిప్రాయాలను పెడచెవిన పెడితే ఎలాంటి గతి పడుతుందో వైసిపి రుచి చూసిందన్నారు. మదనపల్లి జిల్లా అభివృద్ధిలో ఎలాంటి వెనుకంజ లేకుండాచేయాలనికోరారు. భవిష్యత్తులో మదనపల్లి జిల్లా అభివృద్ధి జేఏసీ ఏర్పాటు చేసి మరిన్ని సమస్యలపై స్పందిస్తామన్నారు. బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు,సిపిఐ కృష్ణప్ప మురళి సాంబ,కాంగ్రెస్ పార్టీ రెడ్డి సాహెబ్ తదితరులు మాట్లాడుతూ జేఏసీలో పాల్గొన్న శాసనసభ్యులు షాజహాన్ బాషా,మాజీ శాసనసభ్యులు దొమ్మల పాటి రమేష్, జనసేన నాయకులు రాందాస్ చౌదరి,మదనపల్లి జిల్లా సాధన ఉద్యమాన్ని ప్రారంభించిన పిటిఎం శివప్రసాద్,ఎంఆర్పీఎస్ నరేంద్రలు కలిసి పోరాటం చేస్తే మదనపల్లె జిల్లా సాకారమైందని మదనపల్లె జిల్లా సాధన జేఏసి ఉద్యమాన్ని కొత్త పుంతలు తొక్కించి పోరాటం సాగించిందని ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అంబేద్కర్ సాక్షిగా ఎన్నో పోరాటాలకు సాక్షిభూతంగా నిలిచిన అంబేద్కర్ సర్కిల్లోనే విజయోత్సవ సభ నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం మదనపల్లి మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయకుండా ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని బిటి కళాశాల యూనివర్సిటీ చేయాలని,టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని,హంద్రీ-నీవా నీళ్లు మదనపల్లికి వదలాలని,మదనపల్లిని అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముత్యాల మోహన్,మాలమహానాడు నాయకులు గుండా మనోహర్,పెద్దఎత్తున బిఎస్పి పార్టీ నాయకులు బాలాజీ, ఫణి,కార్యకర్తలు, మదనపల్లి ప్రజలు యువత పాల్గొన్నారు.

# వై కోట అడవి ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మించాలి

**రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో తుఫాను సందర్భంగా వైకోట గుండాల కోన వేరు సాగుతోంది. ఇది ఉధృతంగా ప్రవహిస్తోందని ప్రజలు గమనించగలరు. వైకోటటు బాలిరెడ్డిపల్లి పోయే దారిలో మరి ముఖ్యంగా ప్రయాణికులు గమనించాలని ఎం జయరామయ్య రైల్వే కోడూరు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబులవారిపల్లి మండలం బికేయంయుఅధ్యక్షులు కె వెంకటరమణ వారు వైకోట చెరువులను సందర్శిస్తూ తుఫాన్ కారణంగా ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే సంబంధించిన అధికారులకు తెలియపరచాలని కోరుకుంటున్నాం మరి ముఖ్యంగా వైకోట గాదెల బాలి రెడ్డిపల్లి బాలాజీ నగర్ శివాజీ నగర్ ఇందిరా నగర్ నూకనపల్లి బోటు మీద పల్లి పరిసర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తతో ఉండాలని అలాగే వై కోట ఎగువనున్న గుండాలకోన పైమనేరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. సంబంధించిన అధికారులు కూడా అలర్ట్‌గా ఉండాలని కోరారు. అలాగే గుండాల కోన పై మానేరు సాగిన ప్రతి సందర్భంలో ఇక్కడ నుంచి సుమారు రెండు టీఎంసీ ల నీరు వృధాగా సోమశిల ప్రాజెక్టుకు పోయి అక్కడ నుంచి వృధాగా సముద్రం పాలైపోతుంది. మా నీటిని మేము నిలువ ఉంచుకోవడానికి మా నీటిని మేము కాపాడుకోవడానికి వై కోట ఎగువ ప్రాంతంలో ఒక ప్రాజెక్టు నిర్మించి ఓబులవారిపల్లి మండల ప్రజలని వారి ఆశయాలని ఆశల్ని అలాగే వైకోట గ్రామ ప్రజల ఆశయాలని నెరవేరుస్తారనీ కోరుకుంటూ ఎక్కడో ఉన్న కృష్ణ గోదావరి జలాలు తీసుకొచ్చి ఈ ప్రాంత చెరువులను నింపే దానికన్నా మా ప్రాంతంలోనే మా నీటిని నిలవంచుకోవడానికి ఒక ప్రాజెక్టు నిర్మించాలని అందుకు అనువైన స్థలం ఉందని ప్రభుత్వానికి ప్రజల పైన అత్యంత శుద్ధి ఉంటే ఆ ప్రాజెక్టు నిర్మించి ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి అలాగే వైకోట చెరువుకు ఉన్న రెండు అలుగులు మూడో అలుగు నిర్మించి వైకోటకు పరమట ప్రాంతంలో ఉన్న వేల ఎకరాల భూమికి నీరు అందేలా చేయాలని అక్కడ చాలా చెక్ డ్యాం ఉన్నవి వాటిని కూడా నింపాలని వర్షాకాలంలో కూడా ఆ ప్రాంతంలో నీళ్లు లేక బోర్లు వేసుకోవాలంటే 1000 అడుగులు వేసిన నీళ్లు పడకపోవడంతో ఆ ప్రాంత రైతులు అప్పులు పాలై చాలా బాధలు పడుతున్నారని తెలియ జేశారు. వై కోట అలుగు నీళ్లతో ఆ ప్రాంతంలో నీళ్లు నిలువ ఉంచు కోవడానికి అవకాశం ఉంటే నీళ్లు ఉంచాలని అ ప్రాంతంలో ఆ ప్రాంతంలో భూగర్భజనులు అత్యంత వేగంగా అడుగంటి పోతున్నాయనివారుతెలియజేశారు. రానున్న కాలంలో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వై కోట ఎగువ ప్రాంతంలో ప్రాజెక్టు కోసం భారీ ఉద్యమాలు చేస్తామని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ జిల్లా నూతన కమిటి ఎన్నిక

■ అన్నమయ్య జిల్లా కన్వీనరుగా పోరెడ్డి రమణారెడ్డి నియామకం ■ ప్రకటించిన రాష్ట్ర కన్వీనర్ జి.రమణయ్య

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ అన్నమయ్య జిల్లా నూతన కమిటి ఎన్నిక చేయడం జరిగిందని రాష్ట్ర కన్వీనర్ జి.రమణయ్య ప్రకటించారు.మంగళవారం స్థానిక అనపగుట్ట నందు కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ సమావేశం రమణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కన్వీనర్ జి.రమణయ్య అన్నమయ్య జిల్లా కన్వినరుగా పోరెడ్డి రమణా రెడ్డిని,కో- కన్వీనరుగా పత్రి హరిని నియమించడం జరిగిందని స్పష్టం చేశారు.అనంతరం వారి నుండి పార్టీ ప్రతిజ్ఞ చేయిం చడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ జి.రమణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాయల సీమకు ప్రత్యేక ప్యాకేజి వెంటనే ఇవ్వాలని డిమా



ండ్ చేశారు.సీమ అభివృద్ధి కోసం కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు.మెడికల్ కళాశాలలను పిపిపి పద్దతిలో కాకుండా ప్రజల ఆరోగ్య భద్రత,వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వమే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆసియాలో అతి పెద్ద టమోటా మార్కెట్ యార్డులో రైతులకు గిట్టుబాటు ధరలు అందించడం కోసం కోల్డ్ స్టోరేజిలు,ఫల్ప్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా కన్వీనర్ రమణా రెడ్డి మాట్లాడుతూ హంద్రీ-నీవా కాలువను పూర్తి స్థాయిలో తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. అప్పుడే రైతుల సాగునీటి సమస్యకి పరిష్కారం లభిస్తుందన్నారు.విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరారు.అలాగే అన్నమయ్య జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పి రైతులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పన చెప్పటాలన్నారు.రాయలసీమలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలని కోరారు.కో-కన్వీనర్ హరి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు కష్టపడి పంటలు పండిస్తున్న వారికి సరైన గిట్టుబాటుధరలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం రైతాంగంపై ప్రత్యేక శ్రద్ధను పెట్టి గిట్టుబాటు ధరలతో పాటు,ఉచిత పంటల బీమానుఅమలుచేయాలనికోరారు.ఈ కార్యక్రమం లోకమ్యూనిస్టుమార్క్సిస్టుపార్టీసభ్యులు పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా సాధన కొరకు మహిళలు నిరసన



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం వైబియన్ పల్లి ఎగువ బసినాయుడు గారి పల్లి గ్రామంలో మంగళవారం రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని భారీ ఎత్తున మాజీ తెలుగుదేశం మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్ నాయుడుఆధ్వర్యంలోఈకార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా మహిళలు ఫ్లక్కాడలు చేతపట్టి రాజంపేట జిల్లా కేంద్రం చేయాలి అంటూ నినాదాలు ఇస్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చండి రాజంపేట జిల్లా కేంద్రం చేయండి అంటూ గ్రామ గ్రామాల నుంచి కదిలారు గ్రామాలలో గ్రామస్తులు స్వచ్ఛందంగా మహిళలు నాయకులు జిల్లా కేంద్రం జాయింట్ యాక్షన్ కమిటీ ని ఆహ్వానించి రాజంపేట జిల్లా కేంద్రం కోసం మా వంతు మేము మీకుసంఘీభావంగా, మా గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టి రాజంపేట జిల్లాకేంద్రంచేయాలనిడిమాండ్.చేయగా,అలాగే ప్రజలందరూ ముక్తకంఠంతో రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మీనారాయణ, పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, చల్లా సుధాకర్, మేడికొండ రవి, సురేష్, మహదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

■ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన దేశానికే ఆదర్శం ■ టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు ప్రశంసలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ఏపీలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన దేశానికే ఆదర్శమని పుంగనూరు పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు ప్రశంసించారు.పట్టణంలోని 24వ వార్డులో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేతగాని విధానాల వల్ల రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడి పోయిందన్నారు.2024లో అధికారంలోకి వచ్చిన



కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తోందన్నారు.ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు తమఅనుభవంతోరాష్ట్రంలోపరిస్థితులను చక్కదిద్దుతున్నారన్నారు.ముఖ్యంగా సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తున్నారనికొనియాడారు.ఎన్టీఆర్‌భరోసా పెన్షన్, స్త్రీశక్తి పథకం,అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం,అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో అన్నివర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కూటమిపాలనలో ఏపీ అన్నిరంగాల్లో మరింత అభివృద్ధిసాధిస్తుందనిఆయనధీమావ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిన వేళ లబ్ధిదారుల్లో ఆనంద హేళ

- 33వ వార్డ్ టిడిపి ఇంచార్జి రామిశెట్టి కృష్ణ (కమలామద్రి) హర్షం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 33వ వార్డు పరిధిలో లబ్ధిదారులకు మదనపల్లి ఎం.షాజహాన్ బాషా ఆదేశాల మేరకు వార్డు ఇంచార్జి రామిశెట్టి కృష్ణ (కమలామద్రి) ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామిశెట్టి కృష్ణ మాట్లాడుతూ కూటమి పాలనలో ఏపీలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితోఎమ్మెల్యేమహమ్మద్‌షాజహాన్‌బాషాప్రజాశ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేస్తున్నారని కొనియాడారు.మదనపల్లె పట్టణం,నియోజక వర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నారని కొనియాడారు.మదనపల్లె జిల్లా ఏర్పాటులో కీలకపాత్ర పోషించి,ఇక్కడ ప్రజలకు కానుకగా ఇచ్చారన్నారు.ఆయన నాయకత్వంలో మదనపల్లి జిల్లా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ఆదేశాలతో వార్డులో సంక్షేమ పథకాల అమలుతోపాటు పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం సురేష్,గణేష్,చౌడప్ప,టిడిపి నాయకులు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు ఇంటి నివేశ స్థలలాకు దరఖాస్తు అవకాశం కల్పించాలి

■ డివిజన్ మాజీ సైనికులు సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ■ మదనపల్లి సబ్ కలెక్టరు చల్లా కళ్యాణికి వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ సైనికులకు ఇంటి నివేశ స్థలము,ఐదు లక్షల ఆర్థిక సహాయం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనే సదుపాయం కల్పించాలని మదనపల్లి డివిజన్ మాజీ సైనికులు సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు డిమాండ్ చేశారు.దీనిపై మదనపల్లి సబ్ కలెక్టరును కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ మాజీ సైనికులకు 5 సెంట్లు ఇంటి నివేశ స్థలము 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొను సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలము మరియు గృహ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం కల్పిస్తున్నారని, గ్రామ,వార్డు సచివాలయాల్లో మాజీ సైనికులు దరఖాస్తు చేసుకోవడానికి సదుపాయం లేదన్నారు. దేశంకోసంఎన్నో యుద్ధాలలో ఆపరేషన్లలో పోరాడి పదవీ విరమణ పొందామని గుర్తు చేశారు. మాజి సైనికులకు జి.ఒ ప్రకారము 5 ఎక రములు మెట్ట లేక 2.5 ఎకరాల మాగాణి,2 కుంటల ఇంటి స్థలం కేటాయించాలని వున్నా అది కాగితాలకే పరిమిత మైందన్నారు.కావున మాజీ సైనికులకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రత్యేక ఆప్షన్ ఏర్పాట్లు చేయాలన్నారు.త్రిసభ్య కమిటిలో గల మంత్రి నారా లోకేష్ బాబు,మంత్రులు పొంగూరు నారాయణ,పయ్యావుల కేశవ్ మాజీ సైనికులకు ప్రత్యేక ఏర్పాటుకు సిఫారసు చేయవలెనని కోరారు. కార్గిల్,సింధూర్ ఆపరేషన్లలో చాలా మంది సైనికులు పోరాడి వీరమరణం పొంది భారత దేశ విజయానికి తోడ్పడ్డారన్నారు. యుద్ధాలలో వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కోటి రూపా యలు ఆర్థికసహాయంఅందించిసైనికులఅంత్యక్రి యలను అధికార లాంఛనాలతో నిర్వహి ంచి ఆ కుటుంబానికి మాత్రమే బాసటగా ఉంటు న్నారు. ప్రతిఏడాది స్వాతంత్ర్య,గణతంత్ర దినోత్సం రోజున మాత్రమే సైనికులసేవలనుకొనియాడి విస్మరిం చడం జరుగుతోందనిఆవేదనవ్యక్తంచేశారు.ఈ కార్యక్ర మంలోమాజీసైనికులు,కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురు అరెస్ట్

**గుర్రంకొండ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో పలు ఆలయాల్లో చోరీలకుపాల్పడినముగ్గురునిందితులను గుర్రంకొండ ఎస్ఐ బాలక్రిష్ణ సోమవారం అరెస్టుచేసి రిమాండ్‌కుతరలించినట్లు సీఐ బీ.రాఘవ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తేవాల్మీకిపురంశివాలయంలో శఠగోపం, వెండి కిరిటాలు,రామా పురం ఆలయంలో హుండీ నగదు,ఎల్‌ఆర్‌పల్లిలోరెండుట్రాన్స్ ఫార్మర్లలోని కాపర్ వైరును నిందితులు దొంగిలించినట్లుతెలిపారు.నిందితుల వద్ద నుంచి మొత్తం రూ. 78వేలవిలువచేసేవస్తువులనుస్వాధీనంచేసుకున్నామని సీఐ వెల్లడించారు.



# నమ్మి మోసపోయాను ఆయనతో ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి శ్రావణి

**కేవిపల్లి మేజర్ న్యూస్ :** నమ్మించి పెళ్లి చేసుకుని మోసం చేశాడని అతని నుండి నాకు ప్రాణహాని ఉంది నన్ను కాపాడండి అంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన కె.వి పల్లి మండలంలో చోటు చేసుకుంది.కె.వి పల్లి మండలం మారెళ్ళ గ్రామం నల్ల కమ్మి రెడ్డి గారి పల్లికి చెందిన ఉప్పుతోళ్ల బలరాం, శ్రీదేవి దంపతుల కుమార్తె శ్రావణి(24 )అయిన నేను అదే గ్రామానికి చెందిన జయ చంద్రారెడ్డి కుమారుడు నందకుమార్ రెడ్డి నేను ఇద్దరం కుటుంబ సభ్యులకు తెలియకుండా అతను చెప్పిన మాయమాటలు నమ్మి ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. వారం రోజుల తర్వాత అతనికి రెండు పెళ్లిళ్లు జరిగినట్టు వారిద్దరికి మోసం చేసినట్లు కూడా తెలిసింది.రెండు పెళ్లిళ్లు చేసుకున్నట్టు నాకు ఎందుకు చెప్పలేదు అంటూ ప్రశ్నించాను. దాంతో ప్రతిరోజు మద్యం సేవించి నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి నేను మా గ్రామానికి వచ్చేసాను. తను నాకు తగ్గ వ్యక్తి కాదని తెలుసు కున్నాను. అతను ప్రతిరోజు ఫోన్ చేసి



నన్ను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. అతని నుండి నాకు ప్రాణహాని ఉంది నన్ను కాపాడాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# మిట్స్ యూనివర్శిటీలో విద్యారుణాలపై అవగాహన కార్యక్రమం



– ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్.బీ.ఐ బ్యాంకు మేనేజర్ రుస్తుమ్ ఖాన్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** సమీపంలోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు స్కాలర్ షిప్స్ విభాగం వారు యూనివర్సిటీ విద్యార్థులకు విద్యలక్ష్మి పోర్టల్ ద్వారా లభించే విద్యారుణాలపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎస్.బీ.ఐ బ్యాంకు మేనేజర్ రుస్తుమ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వడ్డీరేట్లతో ప్రభుత్వంఅందిస్తున్నవిద్యారుణాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యా లక్ష్మి పోర్టల్ ద్వారా రుణ దరఖాస్తు ప్రక్రియ పారదర్శకంగా,సులభంగా ఉండటంతోపాటు విద్యను నిరవధికంగా కొనసాగించేందుకు ఇది ఎంతగానో సాయపడుతుందని తెలిపారు. విద్య లక్ష్మి పోర్టల్ ద్వారా ఒక్కో విద్యార్థికి రూ. 7.5 లక్షల వరకు ఎలాంటి షూరిటీ లేకుండానే ఆధార్,పాన్ మంచి సిబిల్ స్కోర్ ఆధారంగా విద్యారుణాలు పొందవచ్చని వివరించారు. విద్యార్థులకు ఉపయోగకరమైన సమాచారం అందించినందుకు యూనివర్సిటీ యాజమాన్యం బ్యాంక్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్ విభాగాధిపతి డాక్టర్ ఆతహర్ సమీనా ఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలి

- రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి, లాభసాటిగా మార్చేందుకు చర్యలుతీసుకోవాలి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు. మంగళ వారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రైమరీ సెక్టార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, సిరి కల్చర్అధికారి, ఏపీఎమ్ఐపి పిడి, పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డి.ఆర్.డి.ఏ, మార్క్‌ఫెడ్ డిఎం, ప్రైమరీ సెక్టార్ల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ తో కలిసి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 271 రైతు సేవ కేంద్రాల్లో ఈ నెల 3న నిర్వహించే రైతన్న మీకోసం కార్యక్రమం లో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొని ఈ వర్క్ షాప్ లో రబీ, ఖరీఫ్ పంటల యాక్షన్ ప్లాన్ మరియు వివిధ రకాల అంశాలపై రైతులతో సలహాలు సూచనలు తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ రైతుల ఆదాయం పెంపు లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, సాంకేతిక పద్ధతులు, ఆధునిక సాగు విధానాలు గ్రామ గ్రామానికీ చేరేలా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటర్‌క్రాప్ సాగు, వివిధ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహం ప్రకృతి వ్యవసాయం, ఖర్చుల తగ్గింపు లాభాల పెంపు వంటి అంశాలపై రైతులతో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో రైతుల జీడీపీ పెంపు ప్రధాన లక్ష్యంగా తీసుకొని మండల స్థాయి మరియు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలను సంబంధిత అధికారులు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఇందు కోసం ప్రతి మండలంలోని రైతు సేవ కేంద్రం లో ప్రత్యేక అవగాహనా వర్క్ షాప్ నిర్వహించాలని ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, అలాగే ప్రజా ప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, గ్రామ రైతులు ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం చేపడుతున్న రైతులు ఈ అవగాహనా వర్క్ షాప్ లో పాల్గొని సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందాలని పిలుపునిచ్చారు. రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గించి, ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలపై లోతుగా చర్చించి నివేదికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ అన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, రైతుల ఆదాయ పెంపు లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖలు కృషిచేయాలని సూచించారు. అలాగే డి.ఆర్.డి.ఏ, ఏ.పి.ఎం.లు, పశు సంవర్ధక శాఖ అధికారులు సమన్వయం చేసుకొని గ్రామ స్థాయి లో ఆవులు, గేదెలుఎవరికి కావాలో వారి నుండి దరఖాస్తులను స్వీకరించి బ్యాంకుల ద్వార రుణా లను అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, జిల్లా లో పాలఉత్పతినిపెంచే దిశగా పని చేయాలని ఆదేశించారు. ఎ.పి.ఎం.ఐ.పి,మత్స్యశాఖ తదితర అధికారులు వారికీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగాపనిచేయాలనీసూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని ఎం.ఐ ట్యాంకుల ను నింపేందుకు రైతులలో అవగహన కల్పించి చెరువులకు నీరు అందిం చేందుకు సప్లై చానల్స్ వాగులు, వంకల ద్వారా చెరువులను నింపి భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులనుఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి జి. శివ నారాయణ,ఉద్యాన శాఖ , సిరి కల్చర్,ఏపీఎమ్ఐపి ,పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

# అన్నమయ్య కాలి బాట నిరాకరణ

అడవి ద్వారా తిరుమల వెళ్ళు భక్తులకు జిల్లా అటవీ శాఖ వారి విజ్ఞప్తి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో ఉన్న కుక్కల దొడ్డి గ్రామం నుండి అటవీ ప్రాంతం అనగా అన్నమయ్య కాలి మార్గం ద్వారా తిరుమల వైపు వెళ్లే భక్తులకు అన్నమయ్య జిల్లా అటవీశాఖధికారులు అనుమతిని నిరాకరించడమైంది. అన్నమయ్య జిల్లా అటవీ శాఖాధికారి ఆర్ జగన్నాథ్ సింగ్ మాట్లుడుతూ ఈ అటవీ మార్గం గుండా అటవీ జంతువులు అనగా ముఖ్యంగా చిన్న పిల్లలతో కూడిన ఏనుగుల గుంపులు అధికంగా కలవు. వాటి వలన ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, గతంలో అన్నమయ్య అటవీ డివిజన్ నందు ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజాశ్రేయస్సు కొరకు అటవీశాఖ ఈ మార్గం ద్వారా తిరుమల వెళ్ళు భక్తులకు అనుమతిని నిరాకరించడమైంది. తిరుమల వెళ్ళు భక్తులు అటవీ శాఖకు సహకరించి, రోడ్డు వెంబడి తిరుమలకు వెళ్ళుదురని కోరారు.

# రైతుసేవ కేంద్రాల పరిధిలో రేపు రైతన్న మీకోసం కార్యక్రమం



**పెనగలూరు,మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలోని రైతుసేవ కేంద్రాల పరిధిలో రేపు రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా నిర్వహించిన సర్వే లోనీ అన్ని విషయాలను సంకలనం చేసి మరియు విశ్లేషించి రైతు యొక్క ఆదాయ మార్గాలు పెంచి రాష్ట్ర జీడీపీలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల వృద్ధి గణనీయంగా ఉండేలా చేసే దానికి వచ్చే మూడు సీజన్ లకు సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని వాటిని క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల ప్రకారం రేపు అనగా 3.12.2025 తేదీన పెనగలూరు మండలం లోని పెనగలూరు -1 , పెనగలూరు -1 ఓబిలి, పొందలూరు, కట్టావారిపల్లి, కొండూరు -1 కొండూరు -2 రైతుసేవ కేంద్రాల పరిధిలో వివిధ మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలోనిర్వహించడంజారుతుంది. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల్లోని అందరూ ప్రజాప్రతి నిధులు ఆహ్వానితులే. కాబట్టి రైతులందరూ హాజరై మన గ్రామాల్లోని రైతులు, వ్యవసాయ అభివృద్ధికి తగు సలహాలు, సూచనలు ఇవ్వగలరని మండల వ్యవసాయ అధికారి శ్రీ సుబ్రమణ్యం తెలిపారు.

# లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం

**రాయచోటి రూరల్ మేజర్‌న్యూస్ :** రాయచోటి వాస్తవాలు మిక్కిలినేని బాలాజీ మిక్కిలినేని భార్గవి కుమారుడు హితాన్ని వెంకట్ పుట్టినరోజు సందర్భంగా బండపల్లి ప్రేమాలయం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ శ్యామ్ తెలిపారు. అనంతరం దాత మిక్కిలినేని బాలాజీ నాయుడు మాట్లాడుతూ చిన్నపిల్లల పుట్టినరోజులు ప్రేమాలయం ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పిల్లలు కూడామంచిఅలవాట్లు తయారు చేయడానికి పెద్దల పైన గౌరవం మర్యాదలు నేర్పించినట్లుఅవుతుందన్నారు. అలాగే తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు దేవుడితో సమానం చేసుకోవాలని ఇలాంటి వృద్ధాశ్రమాలు లేకుండా ఇంటి దగ్గరే ఉండి తల్లిదండ్రులుచూసుకుంటే చాలా బాగుంటుంద న్నారు. ఈ కార్యక్రమనందు రీజన్ చైర్మన్ మహమ్మద్ మరియు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

